# తల్లి మనసు

- కె.పూజిత

అది వైశాఖ మాసం అయినందువలన పదకొండు గంటలకే ఎండ విపరీతంగా ఉంది. భుజాన బిడ్డను వేసుకుని నడుస్తున్న జయమ్మకు తూలి పడుతున్నట్లుగా అనిపించి నలువైపుల పరికించి చూసింది. ఏదయినా చెట్టునీడగాని, మంచి నీటి కుళాయి గానీ కనిపిస్తుందేమోనని. కానీ అలా వేశారి చూస్తున్న ఆ కళ్లల్లో నిరాశే ఎదురయింది.

శరీరంలోని శక్తినంతా కూడదీసుకుని అడుగులు వేయటం మొదలుపెట్టింది. అలా కొద్ది దూరం నడిచాక ఆమె ఒంట్లో శక్తి సన్నగిల్లి పడిపోతానేమో అన్న భ్రమ కలిగేసరికి నిజంగానే కళ్లు తిరిగి తూలి పడిపోయింది.

"అమ్మా" భుజాన ఉన్న పిల్లవాడు పిలిచాడు. తూలి పడిపోబోతున్న జయమ్మ శక్తినంతా గుంజుకుని కాళ్లు నిలదొక్కుకుని తూలి పడిపోకుండా నిలబడి "ఏం కావాలి బాబు" అనడిగింది.

"దాహం...చాలా దాహం..." అన్నాడు నీరసంగా.

"అవునా దాహంగా ఉందా బాబు...సరే ఇక్కడి మంచినీళ్ల పైపు లేనట్టుంది. అదిగో ఆ సందులోకి వెళ్లాక నీళ్లపైపు కనిపిస్తుందిలే...నీళ్లు తాగిస్తాను" అంది.

"అదిగో సోడా అమ్ముతున్నారుగా" అన్నాడు అమాయకంగా.

ఆ మాటలు విన్న జయమ్మ హృదయం ముక్కలైపోయింది. పైట చెంగున కనీసం ఒక్క రూపాయి బిళ్లయినా దొరుకుతుందేమోనని పైట చెంగు లాగి చూసుకుంది.

ఒక్క రూపాయి కాదు...కానీ...ఒక్క పది పైసలు కూడా లేవు. ఆమె కొంగులో ఉన్న పది రూపాయలు ఆసుపత్రిలో వార్డ్‌బాయ్ చేతిలో పెట్టింది.

ఆ పది రూపాయలు చాలదని తన మామూలు ఇరవై రూపాయలని సణుగుడు మొదలుపెడితే రెండు చేతులు ఎత్తి మొక్కి ఈసారికి ఇదే ఉంది బాబు మరి. ఈసారి వచ్చినప్పుడు ఇచ్చుకుంటా అని నచ్చచెప్పి ఆసుపత్రి నుండి బయటపడింది.

"అమ్మో దాహమే...కాదు ఆకలి కూడానే" అని కన్నీళ్లతో అడిగాడు ఆ పసిపిల్లవాడు.

"బాబు నీ కళ్లల్లో నీళ్లు వస్తున్నాయంటే నాకు తెలుసు నాయన...కానీ ఏమి చేయాలో తోచటం లేదు. దేవుడా ఈ ఎండకి మమ్మల్ని రక్షించు. ఇంటికి చేరుకునే ఓపిక ఇవ్వు దేవుడా..." అనుకుంది.

ఆమె మొర దేవుడు ఆలకించినట్లు ఆమె చెవులకు వినిపించాయి దేవుని గుడిలో చేగంటలు. ఆ చేగంటల సవ్వడికి.. తల తిప్పి చూసింది జయమ్మ.

ఆరోజు ఏదో విశేషం జరుగుతున్నట్టు చాలా సందడిగా అలంకారంగా ఉంది దేవాలయం. జనం కూడా రద్దీగా ఉన్నారు. ఆ దేవాలయంలోకి వెళితే... చెట్లనీడ దొరుకుతుంది. కుళాయిలో నీళ్లూ ఉంటాయి.

వెళ్లాలనుకుంది అంతలోనే మనసు వెనకాడింది ఆసుపత్రి నుంచి వస్తూ గుడి లోపలకెళ్లం దుకు.

ఆపదలో అందరూ దేవుడా అంటారు. మరి ఈ దీనుల మొర ఆలకించినట్లే దేవుని గుడిగంటలు వినిపించాయి.

"అమ్మా గుడి చాలా బాగుంటాదే వెళ్దాం.. తీర్థం అయినా దొరుకుతుంది..." అన్నాడు చిన్నపిల్లాడు.

"బాబు నన్ను తొందర చేయకురా.. నీకులాగే నాకు ఏదో తల తిరుగుతోన్నట్టుగా ఉంది...నా బంగారుకొండా...నా మాట విను.. కొంచెం ఓపిక పట్టు... అలాగే తీసుకెళతాను.." అంది నిట్టూర్పుగా.

ఓం నారాయణా... ఏడుకొండలవాడా వెంకటరమణ...ఓం హరి నారాయణ... దేవుని నామస్మరణ వినిపిస్తూ ఉంది.

"దేవుడా నీ నామం.. నీ పాటలు వింటేనే ...పోయే ఊపిరి తిరిగి వస్తుంది ఎవరికైనా...నారాయణ...ఎండలో ఎండిపోతున్న నాకు, నా బిడ్డకు నీ గుడిగంటలు వినిపించి... దారి చూపించావు... నా బిడ్డని కాపాడు. నా మొర ఆలకించు దేవుడా! దిక్కులేనిదాన్ని వీడ్ని దూరం చేయకు దేవుడా..." అనుకుంటూ నడుస్తోంది.

"ఊ...ఏమిటి...ఈ దారిన వచ్చావు...అదిగో అటువైపున అన్నదానం జరుగుతుంది. వూ...అటు వెళ్లు... అటువైపు వెళ్లు" అని గదిమాడు పూజారి. ఆమె నీడ కూడా ఆయన నిలుచున్న చోట పడకూడదన్నట్లుగా ఉంది ఆయన ధోరణి.

"అమ్మా అన్నం పెడుతున్నారే...అటువైపు వెళదాం..." అని తల్లి భుజాలు కదిపాడు బాబు... ఆ పిల్లవాడు పడుతున్న ఆకలి బాధను చూసి... జలజలా రాలుతున్న కన్నీళ్లను తుడుచుకుని...అటువైపు తిరిగింది జయమ్మ.

"ఏమిటి అడ్డదిడ్డాలుగా నడుస్తున్నావు...ఎవర్నువ్వు... తిన్నగా వెళ్లి ఆ లైనులో నిలుచో...దద్దోజనం పెడతారు. ఇదంతా తిరక్కు వెళ్లు...మళ్లా అన్నం అయిపోతుంది" ఇంకొక పూజారి చెప్పాడు జంజాన్ని సాగదీసుకుంటూ.

జయమ్మ వెళ్లి లైనులో నిలుచుంది. ఎంత పెద్ద లైను. ఎంతోసేపటి నుండి ఆ దద్దోజనం ఇస్తర్లో వేసి ఇస్తూనే ఉన్నారుట. అయినా ఇంకా ఇంత పెద్ద లైనుంది... ఆ అన్నదానం చేస్తోన్న తల్లి మహాలక్ష్మిలా ఉంది.

ఎప్పటి నుండో ఆ చేతులు మీదుగా అన్నదానం చేస్తూ అలసిపోయినట్లు నుదుటి మీద స్వేదబిందువులు అల్లుకుని ఉన్నాయి. చక్కటి రూపం. ఆమె పెదవులపై లాస్యం ఆ ముఖానికే చిరుదీపంలా ఉంది.

"ఈ అన్నదానం ఎందుకు చేస్తున్నా రమ్మా...?" తెలుసుకోవాలని పక్కన ఆమెను అడిగింది జయమ్మ.

"వాళ్లు కోటీశ్వరులు... ఆ పుణ్యాత్ములకు ఇంకా ఇంకా.. పుణ్యం కలగాలని ఇలాంటి దానాలు చేసి మన పేదవాళ్లకి ఒక పూటయినా ఆకలి తీరుస్తారు" అందామె.

"వాళ్లు ప్రతి ఏడాది ఇలాగే అన్నదానం చేస్తారు" అంది ఇంకొామె.

"ఈ ఏరియాకంతా వాళ్లే చానా గొప్పోళ్లు.

అయినా చానా మంచోళ్లు కూడా''
చెప్పింది ఒకామె.

"అమ్మా ఇంకా ఎంతసేపే'' అన్నాడు బాబు.

"కొంచెం ఓపిక పట్టు బాబు. ఇద్దరికి చెరొక పొట్లం తీసుకుని నాది కూడా నీకే పెడతాను'' అంది తల్లి ఓదార్పుతో. నాలుకతో పెదాలు తడుపుకుని అన్నం తిని ఎన్ని రోజులయింది...అనిపిస్తుంది.. ఆ నర్సమ్మ సూదివేసినప్పటి నుండి.. అనుకున్నాడు.

జయమ్మ ముందు లైనులో ఇంక ఇద్దరే ఉన్నారు. అందరికీ ఇస్తర్లో దద్దోజనం, వడ, అరటి పండు ఇస్తున్నారు. ఆ మినపవడ వాసన ఆకలితో అలమటిస్తున్న బాబు,







జయమ్మ ముక్కు పుటాలకు సోకి నోటిలో లాలాజలాన్ని వూరించి ఉద్వేగాన్ని పెంచి ఎప్పుడెప్పుడు వెళ్లి అది తీసుకు తినాలనిపిస్తుం ది. ముందున్న...ఒకరు తీసుకెళ్లారు. ఇక ఒక్కావిడే ఆమె కూడా తీసుకుని ముందుకెళ్లింది.

ఇక జయమ్మ ముందుకెళ్లింది. వణుకుతున్న కాళ్లు చేతుల్ని ఆధీనపర్చుకుని చేతులు ముందుకు చాపింది.

జయమ్మ చేతిలో విస్తరి పెట్టింది అన్నదానం చేస్తున్న భాగ్యశ్రీ. చంకలో ఉన్న బాబు చేతులు చాపాడు.

వాడి వైపు ఒక్కసారి చూసి నవ్వి ఆ చిన్ని చేతుల్లో మెల్లగా విస్తరి పెట్టింది భాగ్యశ్రీ. ఆ అన్నాన్ని చూసిన బాబు నోటిలో నీళ్లూరిపోయాయి.

అవి దిగమింగి "అమ్మా ఎక్కువ ఆకలిగా ఉందే. ఇంకోటి తీసుకుందామే'' అడిగాడు అమా



## అవన్నీ విమర్శలే

బిగ్‌బీ సహధర్మచారిణి జయాబచ్చన్‌ని కరీనాకపూర్ ఏదో అందని వార్తలొచ్చాయి. బిగ్‌బీ తనయుడు అభిషేక్‌తో కరిష్మాకపూర్ చెట్టాపట్టాలేసుకుని తిరిగి చివరికి వారి కథ కంచికి చేరాక ఈమధ్య ఓ ఫంక్షన్‌లో కరీనా జయాబచ్చన్‌పై సీరియస్ అయిందన్న వార్తలొచ్చాయి. ఈ సంగతే ఆమెని అడిగితే 'అలాంటిదేం లేదు. ఇదంతా మీడియా సృష్టే. కరిష్మాతో పెళ్ళి చెడిపోయాక మేం ఎప్పుడూ విమర్శించుకోలేదు. ఆమె సీనియర్ నటి ఆమె సలహాలు నేనెప్పుడూ తీసుకుంటుంటాను. అలాంటిది ఆమెని నేనెలా తిడతాను. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్' అంటోంది కరీనా.

యకంగా.

ఆ మాట విన్న భాగ్యశ్రీ చిన్నగా నవ్వింది.

"వద్దు బాబు. నాది కూడా నీకు ఇస్తానన్నాను కదా" అంది నీరసంగా జయమ్మ.

"ఫర్వాలేదు తీసుకో" అని ఆ ఇస్తర్లోనే ఇంకో రెండు వడలు, పండు వేసింది భాగ్యశ్రీ.

అది చూసిన బాబు "థాంక్యూ"అన్నాడు ముద్దుగా.

భాగ్యశ్రీ ఆ పిల్లవాడు చెప్పిన తీరుకి మురిపెంగా నవ్వింది.

జయమ్మ భాగ్యశ్రీ వైపు కృతజ్ఞతగా చూసి ముందుకు కదిలింది.

రెండే రెండు అడుగులు వేసి దబ్బున నేలకొరిగిపోయింది.

అలా కింద పడిపోయిన జయమ్మ చంకలో పిల్లవాడిని, అన్నాన్ని అపురూపంగా గుండెలకు అదువుకునే ఉంది పదిలంగా.

తల్లి పడిపోవటంతో తన ఆకల్ని మరచి చేతిలో ఉన్న వాటిని జారవిడిచి తల్లిమీద పడి రోదించసాగాడు బాబు.

జయమ్మ పడిపోవటంతో అందరూ అక్కడకు వచ్చారు.

"నేను అనుకుంటూనే ఉన్నాను... తిక్క శంకరయ్య లాగ...అక్కడ ఇక్కడ గాలిలో తేలిపోతున్నట్టు...తిరుగలాడుతోంది...మళ్లీ ఆ చంకన పిల్లాడు ఒకడు...అయినా ఎందుకు పడిపోయిందో ముందు ఊపిరి ఉందేమో చూడండి" అన్నాడు పూజారి.

"అమ్మా...ఎందుకు పడిపోయావే... పైకి లేమ్మా. నాకు ఆకలిగా లేదు. నా అన్నం నీకిస్తాను లేమ్మా. నీవు పడిపోతే నాకు చాలా ఏడుపు వస్తుంది లేమ్మా." అని ఏడుస్తున్న బాబుని పూజారి విసుక్కున్నాడు.

"ఏమిట్రా పిల్లసన్యాసి నీ కాకిగోల. శుభమా అని పూజలు జరిగే స్థలంలో... నీ ఏడుపు పిల్లపీనుగ మీ అమ్మకు ఏమీకాదు అలా వెళ్లి కూర్చో" అన్నాడు.

"ఉహూ నేను అమ్మను వదలి వెళ్లను" అని ఏడవు లంకించుకున్నాడు.

"మీరు ఊరుకోండి పూజారి గారు. ఆ చిన్న పిల్లాడు భయపడుతుంటే ఇంకా భయపెట్టేస్తారే విుటీ? ముఖాన నీళ్లు చల్లండి.. లే బాబు... నీవు ఇలారా" అంది భాగ్యశ్రీ.

"మేడం...అమ్మ లేస్తుందా...? అమ్మకు ఆకలి, నాకు ఆకలి. అయినా నాకు అన్నం వద్దు అమ్మ కావాలి...అన్నం వద్దు ఏమీ వద్దు అమ్మ కావాలి" ఏడుస్తూ అన్నాడు.

"అమ్మా ముఖాన నీళ్లు చల్లినా లేవలేదంటే ఏదో జబ్బేమో మనకెందుకీళ్ల గోల... ఆ పిల్లాడికి దద్దోజనం చేతిలో పెట్టి ఈవిడ్ని అలా పక్కన పడుకోపెట్టి ఒక సోడా ముఖాన చల్లి గొంతులో పోస్తే కొద్ది సేపటికి వాళ్లే లేచి ఇంటికి పోతారు. అసలు ఇలాంటి వాళ్లను నమ్మనే కూడదు. ఇలా పడిపోయి నాటకాలాడి డబ్బు సంపాదించుకుంటారు" చెప్పాడు పూజారి.

"ఊరుకోండి పూజారిగారు. కొందరు అలా చేస్తారని అందర్నీ అనుమానిస్తే ఎలా చెప్పండి. ఆకలిని తట్టుకోలేక పడిపోయిందో లేక ఇంకేమయినా ఆరోగ్యం బాగాలేదేమో ఆసుపత్రికి పంపిస్తాము" అందామె.

"భాగ్యశ్రీ.. ఎందుకమ్మ లేనిపోని రిస్కు తీసుకుంటావు. పూజారిగారు చెప్పినట్టు లేని పోని బాధ మనకెందుకు?" అంది ఆమె అత్తగారు పద్మావతి.

"అదేమిటి అత్తయ్యగారు అలా అంటారు. ఇంత పెద్ద మనసున్న మీరు పూజలు, అన్నదానాలు, ధర్మాలు చేసే మీరే ఇలా మాట్లాడితే ఇక మామూలు మనుషులు ఎలా ఆలోచిస్తారు చెప్పండి. ఒక మనిషికి ఆపదంటే తోటి మనిషి ఆదుకోవటం మానవ ధర్మం. ముందు ఆమెను ఆసుపత్రిలో చేర్పిస్తాము. మీ పేరున ట్రస్టు ఉందిగా అంతా చూసుకుంటారు" చెప్పింది భాగ్యశ్రీ.


"అమ్మాయి చెప్పేది నిజమే పద్మా. కష్టంలో ఉన్న వారిని ఆదుకునేందుకే నీ పేరుతో ట్రస్టు పెట్టాము. అమ్మా భాగ్యశ్రీ! డ్రైవర్ని పిలిచి ఆమెను ఆసుపత్రిలో చేర్పించి ట్రస్టువాళ్లను అంతా చూసుకోమని చెప్పు" అన్నాడు శ్రీనివాసరావు.

"థాంక్స్ మామయ్యగారు. మీరు చెప్పకుంటే నేను అత్తయ్యగార్ని ఎదిరించలేక నలిగిపోయి ఉండేదాన్ని. వీడు చూడండి. వాళ్లమ్మ కోసం ఎలా ఏడుస్తున్నాడో" అంది భాగ్యశ్రీ.

"మీ అత్తయ్యగారు పరిస్థితులకు భయపడతారమ్మా. అయినా రోజులు అలాగే ఉన్నాయి మరి. అయినా ఒక మనిషి ప్రాణానికి ముప్పంటే చూస్తూ ఊరుకోలేము కదా. ఆ పిల్లాడికి పాపం ఏదయినా పెట్టండి ఆకలిగా ఉన్నట్టున్నాడు. నాకు మీటింగుకి టైం అయింది. నేను వెళ్లాలి" అని చెప్పి వెళ్లాడు శ్రీనివాసరావు.

★★★

జయమ్మకు ట్రస్టువాళ్లు ఆసుపత్రి ఖర్చులన్నీ



భరించి నీరసంగా ఉన్న ఆమెకు బాగుచేయించారు.

ఈ రెండు రోజుల్లో బాబు ముద్దుముద్దు మాటలకు భాగ్యశ్రీ మురిసిపోయింది. బాబు తెలివితేటల్ని గ్రహించింది భాగ్యశ్రీ. వాడి చిరునవ్వులు ఆమెకెంతో నచ్చాయి.

"మేడం! మీరు చాలా మంచోళ్లు. అమ్మకి బాగు చేయించారు. నాకు చాక్‌లేట్లు, కొత్త బట్టలు కొనిచ్చారు'' అని వాడి ముద్దుమాటలు ఆమె హృదయంలో ఆశల్ని చిగురింపజేశాయి. ఆమె ఆశని మనసులో స్థిరపరచుకుని ఒక నిర్ణయానికి వచ్చింది.

భాగ్యశ్రీ మనసులోని నిర్ణయాన్ని ఆమె అత్తగారు అంగీకరించలేకపోయింది.

"చూడమ్మా భాగ్యశ్రీ! ఇలాంటి విషయాల్లో తొందరపాటు పనికిరాదు. బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఇంకొక్కసారి బాగా ఆలోచించు'' అంది పద్మావతి.

"అత్తయ్య! నేను ఆలోచించాను. మీ అబ్బాయి గారి అనుమతి కూడా తీసుకున్నాను'' అంది భాగ్యశ్రీ.

"వాడు నీ మాట కాదనలేక అవునని ఉంటాడేమో''

"అలా ఎప్పటికీ అనరు మీ అబ్బాయిగారి వ్యక్తిత్వం మీకు తెలియదా...?'' అంది.

"అబ్బాయి వ్యక్తిత్వం తెలుసు. నీదీ తెలుసు. నిన్ను మేము ఎప్పుడూ కోడలుగా చూడలేదు. మా సొంత బిడ్డలాగే చూసుకున్నాం. నీ మనసు పరిపూర్ణం అని, నీవు ఏది చేసినా సమర్థవంతంగా చేస్తావని మాకందరికి తెలుసు. అయినా ఈ విషయంలో నీతో అంగీకరించలేకపోతున్నాను.''

"అత్తయ్యా! ఇదంతా మనం మాట్లాడి తీసుకునే నిర్ణయం. మన కోరికల్ని ఎదుటి వారు కూడా అంగీకరించాలి కదా!'' అంది భాగ్యశ్రీ నిరాశగా.

"అంటే ఆ జయమ్మ నీ కోరికను వ్యతిరేకిస్తుందా? ఈ రోజుల్లో డబ్బుకీ ఆశ పడని వారు ఎవరుంటారమ్మా?'' అంది నిరసనగా.

"ఏ రోజులైనా వ్యక్తిత్వానికి కట్టుబడిన వారు కొందరుంటారత్తయ్యా. అయినా ఇక నేను వెళ్లి రానా...'' అని చెప్పి భాగ్యశ్రీ బయలుదేరింది.

★★★

"అమ్మగారు మాట్లాడాలని గుడికి రమ్మన్నారు. ఏమి మాట్లాడతారో. ఏమీ అడుగుతారో ఏముంది తన దగ్గర. గొప్పోళ్లు ఇలా సాయం చేసి..అంతకు అంత దోచుకుంటారట. అయినా ఆ తల్లిని చూస్తే అలా అగుపించటం లేదు. నాకు ఇంత సాయం చేసి నా కొడుక్కి అన్నీ ఇచ్చింది. ఒడిలో బాబుని పడుకోపెట్టుకుని గుడి ఆవరణలో భాగ్యశ్రీ కోసం ఎదురుచూస్తూ కూర్చుంది జయమ్మ.

"అమ్మా మేడం ఇంకా రాలేదే...?'' అప్పటి ఆరోసారి అడిగాడు బాబు.

"వస్తుందిలే నీవదంతా తిరక్కు. వచ్చి ఇలా కూర్చో...లేదా నా ఒడిలో పడుకో'' అని కొడుకును దగ్గరకు తీసుకుని "అదిగో మేడం వచ్చేసింది'' అంది సంతోషంగా.

"గుడ్‌ఈవినింగ్ మేడం...'' అన్నాడు బాబు సంతోషంగా.

జయమ్మ లేచి రెండు చేతులెత్తి నమస్కరించింది.

"బాగున్నావా జయమ్మా?'' అని నవ్వుతూ పలకరించి "నీ కొడుకు చాలా హుషారు...ఏమి చదువుతున్నావురా ఇంత చక్కగా మాట్లాడుతున్నావు'' అంది ప్రియంగ.

"యు కేజీ పాసయి...ఫస్ట్‌క్లాసుకొచ్చాను.. మరి నన్ను అమ్మ బడికి పంపలా'' అన్నాడు దిగాలుగా.

"ఎందుకని పంపించటం లేదు జయమ్మ'' అనడిగింది భాగ్యశ్రీ.

"లే బాబు నీవెళ్లి ఆడుకోరా'' అని బాబుని పంపింది.

"అమ్మా ఆడికి ఆరోగ్యం బాగాలేదమ్మ. ఏదో గుండెల్లో చిల్లంటమ్మ. ఆపరేషన్ చేయాలన్నారు. నా దగ్గర డబ్బు లేదు. వాడి నాయన..వేరే ఆమెతో కాపురం పెట్టాడు. నేను మిషను కుడతాను, అప్పడాలు, ఊరగాయలు చేసి అమ్ముకుంటాను. ఈ మధ్య వాడ్ని ఆసుపత్రి చుట్టూ తిప్పేందుకే రోజూ అయిపోతుంది. ఇక ఇవన్నీ ఎప్పుడు చేసేది, వాడ్ని ఎలా స్కూలుకు పంపేది. ఏదో కొంచెం సంపాయించింది వాడి మందులకే చాలటం లేదమ్మా.

వాడి నాయన నాలుగు పైసలు ఇవ్వడుగానీ, నా దగ్గరున్నది తీసుకుపోతుంటాడు. ఇదమ్మ సంగతి. సరేలేమ్మా. నా సంగతులన్నీ చెప్పి నిన్ను బాధపెట్టేదెందుకుగాని తల్లీ.. మీరు రమ్మన్నారు కదమ్మా. ఏమిటో చెప్పండమ్మా'' అంది వినయంగా.

జయమ్మ చెప్పిన విషయాలు విన్నాక వెంటనే ఆమె అడగాలనుకున్న విషయం అడగలేకపోయింది. ఏదో బాధ గొంతులో అడ్డుకుని మౌనంగా


## గ్రహచారం చాలకపోతే

ఉత్తర టాంజానియాలోని అరుషా పట్టణంలో ఒక రోజు ప్రొద్దుటే మారిజాన్‌సాలే అనే 54 ఏళ్ల వ్యక్తిని హఠాత్తుగా హాస్పిటల్‌కు తీసుకు వచ్చారు బంధువులు. 'జబ్బేమిటి? అని డాక్టర్ అడిగితే పొద్దున్న పళ్లు తోముకుంటుండగా ప్రమాదవశాత్తు జర్రున గొంతులోకి జారిన టూత్‌బ్రష్ సరాసరి అతని పొట్టలోకి పోయి తిష్ట వేసిందని చెప్పారు వాళ్ళు. అతనికి ఆపరేషన్ చేయక తప్పలేదు. 'గ్రహచారం చాలకపోతే' అన్న సామెతతో గ్రహాలని ఎంత తప్పుపట్టుకున్నా ఎవరి జాగ్రత్తలో వాళ్లుండాలి. అప్పుడే జాతకచక్రాలు సరిగా తిరుగుతాయి మరి.

## 123 ఏళ్ల స్త్రీ

ఈ రోజుల్లో ముత్తవ్వలుండటం ఆశ్చర్యం కాదు. కానీ ఓ ముత్తవ్వకి అమ్మ ఉండడం విడ్డూరమే మరి. బేబెన్ అనే చోట ఆ స్త్రీ ప్రపంచంలో అందరికన్నా పెద్దదని రష్యన్ టీవీ ఇటీవల ప్రకటించింది. ప్రస్తుతం ప్రపంచ వృద్ధ వనితగా రికార్డయిన వ్యక్తికన్నా ఎనిమిదేళ్లు పెద్దదయిన పాసిఖట్ దుక్‌లేవా తన పాస్‌పోర్టు ప్రకారం 1881లో పుట్టింది. ఆమెకి తొమ్మిది మంది మనుమలు ఉన్నారుట. వాళ్లంతా ఆమెను 'అసీ ముత్తవ్వ' అని పిలుస్తారు. ''ఇంతకాలం ఎందుకు బ్రతికున్నానో నాకు తెలియదు. అన్నదమ్ములు, అప్పచెల్లెళ్లు ఐదుగురు, నా పిల్లలు నలుగురు నా చేతులమీదుగాపోయారు'' అని వాపోయింది తన చక్రాల కుర్చీలో ఇంట్లో తిరుగుతున్న ఆ ముత్తముత్తవ్వ.

-విమలారామం




## ఇక నుంచి కనిపించని జాతి

బోర్నియా, సుమత్రా దీవులలో తోకలేని కోతి జాతి ఉంది. ఆకారంలో చాలా పెద్దవి. ఆ జాతి కోతులు గత 100 సంవత్సరాలలో 90 శాతం గతించిపోయాయి. ఆ కోతులు ప్రస్తుతం ప్రపంచంలో 30 వేలకి మించి లేవుట. ప్రస్తుత పరిస్థితులు అలాగే సాగితే వచ్చే 20 సంవత్సరాలల్లో ఈ జాతి సమూలంగా సర్వనాశనమైపోతుందని ప్రపంచ జంతు సమాఖ్య వెల్లడించింది. మానవజాతి పురోగమిస్తోంది. కానీ అదే ప్రకృతిలో అనేక జీవరాసులు నిర్మూలనానికి కారణభూతమవ్వటం ఘోరం.

## ప్రాణం కాపాడిన షాక్

చాలామందిని ఆత్మహత్యా ప్రయత్నం నుంచి రక్షించటం మాత్రం చాలా కష్టం. ఇటీవల బెర్లిన్ నగరంలో జరిగిందిది. ఓ యువకుడు ఓ ఐదవ అంతస్తు భవనం కిటికీలో నిలబడి పైకి ఎవరేనా వస్తే అక్కడ్నించి దూకి ఛస్తానని పోలీసుల్ని తెగ బెదిరించాడు. ఓ చాకుని తనమెడమీద పెట్టుకొని మరీ అదరకొట్టాడు. పోలీసులకేం చేయాలో పాలుపోలేదు. ఇంతలో ఓ ఆఫీసరుకి ఓ మంచి ఐడియా వచ్చింది. ఆయన చేతిలో లేజర్ గన్ ఉంది. గురి చూసి సరిగ్గా ఆ యువకుడి గొంతు మీదున్న చాకుకి తగిలేలా కాల్చాడాయన. ఆ గన్ ప్రత్యేకత ఏమిటంటే రెండు సెకన్లపాటు 50,000 వోల్టుల కరెంటుని ఒక్క షాట్‌లో పంపగలదు. ఆ కరెంటు షాక్‌కి ఆ యువకుడు సొమ్మసిల్లి పోయాడు. అతనికి తెలివి వచ్చేటప్పటికి పోలీసులు అతన్ని చుట్టుముట్టారు. కొన్ని షాక్‌లు ప్రాణాలు తీస్తాయి. ఈ షాక్ మాత్రం ఓ ప్రాణాన్ని రక్షించింది.

-విమలారామం




ఉండిపోయింది.

"మా అమ్మ.. ఏమిటమ్మా అలా ఉన్నారు. ఏదో అలా ఉంటే నాకు మనసుకు కష్టంగా ఉందమ్మ. మీరు చెప్పండమ్మ. నేను మీ కోసం ఏమయినా చేస్తానమ్మ" అంది జయమ్మ.

"వద్దులే జయమ్మ. నీవు చెప్పిన విషయాలు విని నిన్ను అడగలేకపోతున్నాను. వద్దు నీవు బాధ పడతావు. వద్దులేగాని నేను చేయవలసిన సహాయం నేను చేస్తాను" అంది భాగ్యశ్రీ.

"అమ్మా నా కోసం మీరు ఎంతో చేసేరు. మీ కోసం నా ప్రాణం అయినా ఇస్తాను.. ఏమి చెపుతారో చెప్పండి" అంది కృతజ్ఞతగా.

జయమ్మ వైపు చూసి "నే విషయం చెపుతాను. ఆ తర్వాత నీ ఇష్టం. బలవంతం ఏమీ లేదూ. అలా వెళ్లి గుడిమెట్లు దగ్గర కూర్చుని మాట్లాడుకుందాం" అని వెళ్లి మెట్లుమీద కూర్చున్నారు. ఆడుకుంటున్న బాబు కూడా వచ్చి తల్లి వడిలో కూర్చుని భాగ్యశ్రీ ఇచ్చిన చాక్లెట్లు తింటున్నాడు.

"జయమ్మా. నాకు పిల్లలు లేరు" అంది ఉదాసీనంగా.

"ఆ... అలాగమ్మా. ఇంత మంచోళ్లకి దేవుడు అన్యాయం చేయడు. తప్పక మీకు పిల్లలు పుడతారమ్మా" అంది రూఢిగా.

భాగ్యశ్రీ నవ్వి "ఇంతకు ముందయితే ఆ నమ్మకాలు ఉండేవి. కానీ నాకు పిల్లలు పుట్టరు. అందుకే నీ కొడుకుని దత్తత చేసుకోవాలని ఆశపడ్డాను" అంది భాగ్యశ్రీ.

"అమ్మా" అంది ఆశ్చర్యంగా ఒడిలో ఉన్న కొడుకుని రెండు చేతులతో గుండెకు హత్తుకుని.

భాగ్యశ్రీ నవ్వి-

"అందుకే నేను చెప్పను అన్నాను. నీ కథ విన్నాక నాకూ అడగాలనిపించలేదు. జయమ్మ నీవు చెప్పమని బలవంతం చేస్తే చెప్పాను. భయపడకు. నా నిర్ణయం మార్చుకుంటానులే..." అంది భాగ్యశ్రీ.

"వీడు నా ప్రాణం. నా ఊపిరి.. తల్లీ..." అంటున్న జయమ్మ కనుకొనల్లో నీటిబొట్లు నీరెండలో మెరుస్తున్నాయి.

"భయపడకు జయమ్మ నీ కొడుకుని నీ నుండి దూరం చేయను. మంచి తెలివిగల పిల్లవాడు. బాగా చదివించి గొప్పవాడిగా చేయాలనుకున్నాను.

బాబు నా మనసుకి బాగా నచ్చాడు. అందుకే అలా అనుకున్నాను. వాడి తెలివితేటలకు వాడు నా దగ్గర ఉంటే బాగా వృద్ధిలోకి వస్తాడని ఆశపడ్డాను. అంతేగానీ... సరే...అవన్నీ ఎందుకుగానీ వాడి భవిష్యత్తుని ముందు బాగు చేద్దాం.

రేపే మంచి డాక్టరుతో మాట్లాడి..వాడి గుండె ఆపరేషన్‌కి అన్ని ఏర్పాట్లు చేయిస్తాను. ఆపరేషన్ బాగా జరిగి వాడు ఆరోగ్యంగా ఉండాలి. అదే నా దీవెన" అంది భాగ్యశ్రీ.

ఇంకా కొడుకుని అలాగే పట్టుకుని అయోమయంగా ఉండిపోయి చూస్తోంది జయమ్మ.

"అమ్మా! అమ్మా నేను మేడంతో వెళతానే. మేడం చాలా మంచోళ్లు. నీవు ఏమి కొనివ్వవు. మేడం చూడు నాకు డ్రెస్సులు, చాక్లెట్లు అన్నీ కారులో తీసుకెళ్లి తీసిస్తారు" అన్నాడు బాబు అమాయకంగా.

"తప్పురా బాబు అమ్మని అలా అనకూడదు. అమ్మ ఇవేమి ఇవ్వకున్నా జన్మనిచ్చింది. సరే జయమ్మ నేను వెళ్లి వాడికి తొందరగా ఆపరేషన్‌కి రెడీ చేయిస్తాను. లేటయితే చాలా ప్రమాదం" అని చెప్పి భాగ్యశ్రీ వెళ్లిపోయింది.

"అవును లేటయితే వీడు దక్కడని డాక్టర్లు చెప్పారు. మరి నా బిడ్డను కాపాడేందుకు వచ్చిన దేవతాల్లా కనిపించావమ్మా ఈ దేవుడి గుడిలో" అని పైట చెంగుతో కళ్లు తుడుచుకుంది.

"అమ్మా ఎందుకే ఏడుస్తున్నావు. నేను ఆ మేడంతో వెళ్లనులే. మరి ఏడవకు" అన్నాడు బాబు తల్లి కన్నీళ్లు తుడుస్తూ.

ప్రేమగా వాడి బుగ్గమీద ముద్దు పెట్టుకుంది జయమ్మ.

★★★

భాగ్యశ్రీ బాబుకి ఆపరేషన్ చేయించింది. వాడు బాగా కోలుకున్నాడు.

ఆరోగ్యంగా ఉన్న కొడుకుని చూసి జయమ్మ చాలా సంతోషించింది.

"అమ్మా బాబుకి జన్మనిచ్చింది నేనయితే పునర్జన్మ ఇచ్చింది మీరమ్మా. వాడు మీ దగ్గర ఉంటేనే బాగా బతుకుతాడని అనుకుంటున్నాను. వాడ్ని మీరే తీసుకెళ్లండి తల్లి. వాడి బాగోగులు చూసి ఆనందిస్తాను. వాడి పెరుగుదలను చూసి పొంగిపోతాను. వాడు మీ దగ్గరుంటేనే మంచిదని అనుకున్నాను. ఎవరి బలవంతం లేదు. నా ఇష్టపూర్వకంగానే చెపుతున్నాను. తీసుకెళ్లండమ్మా" అంది జయమ్మ.

"వద్దు జయమ్మ . నీ బిడ్డని నీ దగ్గరే ఉంచుకో. నేను వాడిని తీసుకోవాలని నేనీ ఆపరేషన్ చేయించలేదు.

మా ట్రస్టు తరఫున చేయించాను. అంతేగానీ

నేను అడిగిన మాట మనసులో పెట్టుకోకు'' అంది భాగ్యశ్రీ జయమ్మను ఓదార్చుతున్నట్టు.

"అమ్మా! ఆ రోజు నుండి నేను గమనిస్తూనే ఉన్నానమ్మా. నా బిడ్డ కోసం మీరు చూపించే ప్రేమ వాడి బాగోగులు కోసం మీరు పడే శ్రమ, తాపత్రయం. కన్నతల్లి కన్నా ఎక్కువగా ఉన్నా యమ్మ. మీలాంటి చల్లని తల్లి దగ్గర నా కొడుకు నిండు నూరేళ్ళు బాగా బతుకుతాడు. ఇక ఏమీ చెప్పకండమ్మ. మీరు మీతో బాబుని తీసుకుపోండి. వాడ్ని పెంచి పెద్దోడ్ని చేయండి'' అంది జయమ్మ.

★★★

ఆ రోజు ఎర్‌పోర్టులో ఉన్నారందరూ. మంచి డ్రెస్సు వేసుకుని..బూటు సూటులో ఉన్న కొడు కుని చూసి పొంగిపోతున్నప్పటికీ మనసు బాధగా అలమటించి పోతోంది.

తన ప్రాణాన్నే ఎవరో తీసుకుపోతున్నంత వ్యధగా ఉంది ఆమెకు. అయినా గుండె నిబ్బరం చేసుకుని పొంగిపొరలి వచ్చే కన్నీటిని ఆపుకుంది జయమ్మ.

అంతవరకు సంతోషంగా ఉన్న బాబు తల్లి చంకలో నుండి దిగి వెళ్లాలంటే వాడికి ఏడుపు ముంచుకు వచ్చేసింది.

"అమ్మా!'' అని తల్లి మెడచుట్టూ చేతులు వేసి ఏడ్వటం మొదలుపెట్టాడు. వాడి ఏడుపు చూసి అంతవరకు సముదాయించుకున్న దుఃఖం ఆగ నంటు ఉప్పెనలా ప్రవహించింది. కొడుకు రెండు చేతులతో పొదివి పట్టుకుని ముఖం మీద ముద్దుల వర్షం కురిపించి-

"వెళ్లిరా నాన్న'' అంటూ కిందకి దించింది పిల్లాడ్ని.

కిందకు దిగిన బాబు తల్లి మెడకు చుట్టిన చేతుల్ని విడిపించుకొని ఏడుపు లంకించుకు న్నాడు.

జయమ్మ మోకాళ్లమీద కూర్చుని "తప్పు ఏడ్వకూడదు. వెళ్లిరా. అమ్మా ఎదురుచూస్తుంది వెళ్లు'' అంది వాడి చేతుల్ని విడిపించుకుంటూ.

"ఊహు నేను వెళ్లను'' అన్నాడు తల్లి మెడ చుట్టూ చేతుల్ని గట్టిగా చుట్టి.

ఆ తల్లీ కొడుకుల ప్రేమను చూస్తున్న భాగ్యశ్రీ హృదయం ద్రవించిపోయింది.

ముందుకు వెళ్లిన ఆమె వచ్చి వాళ్ల దగ్గరగా నిలుచుంది.

"మేడం అమ్మ మంచిది. అమ్మను వదిలి రావా లంటే ఏడుపు వస్తుంది మేడం'', అన్నాడు బేలగా ఏడుస్తూ.

"అలా అనకురా బాబు. ఆ అమ్మకు రుణపడి ఉన్నాం. నిన్ను బ్రతికించిన దేవత ఆమె. నా మాట విని వెళ్లు'' అంది దుఃఖపూరితమైన గొంతుతో.

"లే బాబు ఏడవకురా...నాతో రావద్దులే. మీ అమ్మదగ్గరే ఉందువుగానీ ఇక ఏడవకు'' అంది భాగ్యశ్రీ.

"థాంక్యూ మేడం...'' అన్నాడు వాడి బుల్లి చేతులతో కళ్లు తుడుచుకుంటూ.

"ఇలా ముద్దుముద్దుగా మాట్లాడి నా మనసుని దోచుకున్నావురా నీవు. జయమ్మా ఇక వాడ్ని బల వంతం చేయకు. నీ మీద వాడు చాలా ప్రేమను పెట్టుకున్నాడు.

నీవు చాలా అదృష్టవంతురాలివి. మీ తల్లి కొడు కుల బంధాన్ని విడదీసేందుకు నాకు మనసు రావటం లేదు. నాలో అంత కఠినత్వం లేదు. ఇన్ని ఇస్తున్నా వాడు తిరస్కరించి నీ దగ్గరే ఉన్నాడంటే వాడి మనసు తల్లి మీదనే ఉంది. బాబు బిహేవి యర్ అంటే నాకిష్టం. చూడు రావద్దులే అంటేనే టప్పున ఏడుపు ఆపేశాడు.''

"లేదమ్మా వాడికి నచ్చచెప్పి మీతో పంపిస్తాను. అమ్మా! ఈ లోకంలో పది పైసలు దానం చేసేం దుకు ప్రతిఫలం ఆశిస్తారు. మరి మీరు మనిషి రూపంలో ఉన్న దేవతలాంటోరమ్మ. ఇంత సహాయం చేసి కూడా నా కొడుకుని వదలి వెళ్లిపో తున్నారు. వద్దమ్మా వీడ్ని తీసుకుపోండి. నన్ను రుణస్తురాల్ని చేయకండమ్మ. వీడిని తీసుకుపోండి.

"తల్లి కొడుకుల బంధాన్ని ఏ రుణాలు విడదీ యలేవు. అదే పవిత్రమైన ప్రేమానుబంధం. ఇది రుణంగా భావించకు. మానవత్వం అనుకో. అత్తయ్య మామయ్య ఊరెల్లి ఉన్నారు. వాళ్లు వచ్చిన వెంటనే మా ట్రస్టు తరఫున వీడి చదువు బాధ్యతలు అన్నీ ఏర్పాటు చేయిస్తాను'' అని చెప్పి లోపలకు వెళ్లబోతూ ఒక్కసారి వెనక్కు తిరిగి చూసింది భాగ్యశ్రీ.

జయమ్మ రెండు చేతులతో దేవతని నమస్కరి స్తున్నట్టుగా చేతులు జోడించింది.


ఆ పసివాడికి పెన్నిధి దొరికినట్టు ఒక చేయి తల్లి మెడచుట్టూ చుట్టి ఒక చేతిని గాలిలోకి పంపు తున్నాడు.

హృదయంలోని అలజడిని ఆపుకుని కనుకొ నల్లో నిండిన నీటిని ఆపుకోవాలని ప్రయత్నిస్తూ లోపలకు వెళ్లిపో యింది భాగ్యశ్రీ.

'అమ్మా మనిషి రూపంలో ఉన్న దేవతవు నీవు.

నీ చల్లని మన సుకి కోటి నమస్కా రాలు చేస్తున్నా నమ్మా' అని మన సులో అనుకుంది జయమ్మ.

★



## స్వోత్కర్ష

కొంతమంది తారలు తమకి తామే ప్రాధా న్యతని ఆపాదించుకుంటారు. ఇప్పుడు మల్లికా షెరావత్ వంతు వచ్చినట్టుంది. మఖ్బూల్ చిత్రం ప్రీమియర్‌కి మల్లికా ముఖాన్ని కవర్ చేసుకుని వెళ్లిందిట. ఈమె థియేటర్‌లో ఉన్నంతసేపూ ఎవరూ ఆమెని గుర్తుపట్టకుండా ఈ ఏర్పాటట. ఎందుకంటే తాను నటించిన చిత్రం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే ఈ ఏర్పాటు తప్పదం టోంది. ఈ సినిమాలో తాను చాలా బాగా నటించానని, సరైన సమయంలో ఇండస్ట్రీకొ చ్చానని తెగ గప్పాలు పోతోంది మల్లికా. ఇండస్ట్రీలో కొచ్చి కొన్నిరోజులే అయినా ఆమె చాలా నేర్చుకున్నట్టుంది.

